మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 232
పేజీలు : 3

బుధవారం 25.03.2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం..



**టీ మీడియా, మార్చి 24, హైదరాబాద్:** నగరంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం . వాతావరణ కేంద్ర సూచించినట్టే గత రెండు రోజులోగా చల్లబడిన వాతావరణం.. మంగళవారం సాయంత్రం ఒక్కసారిగా మేఘావృతమైంది. ఈదురు గాలులతో పాటటు వర్షం జోరుగా పడుతోంది. మాధాపూర్, బంజారాహిల్స్, హైటెక్ సిటీ, రాయదుర్గం, యూసుఫ్ గూడ వంటి ప్రాంతాల్లో దంచి కొడుతోంది. దాంతో, ఆఫీస్ నుంచి ఇంటికి బయల్దేరిన చాలామంది ఎక్కడిక్కడే చిక్కుకుపోయారు.గత రెండు రోజులుగా పలు జిల్లాల్లో వడగళ్ల వాన కురిసింది. కామారెడ్డిలో చిన్న చిన్న రాళ్ల పరిమాణంలో వడగళ్ల వాన పడింది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌నూ మంగళవారం వరుణుడు పలకరించాడు. ఒక్కసారిగా వాతావరణం చల్లబడడమే ఆలస్యం చినుకులు మొదలయ్యాయి. మాధాపూర్, బంజారాహిల్స్, హైటెక్ సిటీ, రాయదుర్గం, యూసుఫ్ గూడ, జగద్గిరిగుట్ట, షాపూర్, చింతల్, బేగంపేట్, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, మారెడ్‌పల్లిలో వర్షం దంచేస్తోంది. భారీగా వర్షం పడుతుండంతో పలు ప్రాంతాల్లో జనజీవనం స్తంభించిపోయింది.

# మోదీకి ఫోన్ చేసిన ట్రంప్




## హర్మూజ్ జలసంధిని తెరిపించడంపై చర్చలు

- భారత్‌లో అమెరికా రాయబారి వెల్లడి



**టీ మీడియా, మార్చి 24, ఢిల్లీ బ్యూరో:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తీవ్రమవుతున్న వేళ కీలక పరిణామం జరిగింది. భారత ప్రధాని నరేంద్ర మోదీకి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఫోన్ చేసి మాట్లాడారు. ఇరు దేశాధినేతలు పశ్చిమాసియా సంక్షోభం, హర్మూజ్ జలసంధిని తెరిపించాల్సిన అవసరం గురించి చర్చించారు. ఈ విషయాన్ని భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియా గోర్ ఎక్స్ వేదికగా వెల్లడించారు.

### ట్రంప్‌తో ఫోన్ కాల్ మాట్లాడాను : మోదీ

పశ్చిమాసియాలో వీలైనంత త్వరగా ఉద్రిక్తతలను తగ్గించి, శాంతిని పునరుద్ధరించడానికి భారత్ మద్దతు ఇస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం తెలిపారు. హర్మూజ్ జలసంధిని తెరిచి ఉంచడం, రక్షణ కల్పించడం, అందరికీ అందుబాటులో ఉండేలా చూడటం యావత్ ప్రపంచానికి అత్యవసరమని అభిప్రాయపడ్డారు. తాను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ఫోన్ కాల్ మాట్లాడినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు.

### 'శాంతి కోసం చేసే ప్రయత్నాలకు భారత్ సహకారం'

"అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి ఫోన్ కాల్ వచ్చింది. పశ్చిమాసియాలో పరిస్థితిపై ఉపయోగకరమైన అభిప్రాయాలను పంచుకున్నాం. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను తగ్గించి, వీలైనంత త్వరగా అక్కడ శాంతిని పునరుద్ధరించడానికి భారత్ మద్దతు ఇస్తుంది. హర్మూజ్ జలసంధిని తెరిచి ఉంచడం, అందరికీ అందుబాటులో ఉండేలా చూడటం ప్రపంచం మొత్తానికి అత్యవసరం. శాంతి, సుస్థిరత కోసం చేసే ప్రయత్నాలకు భారత్ సహకారం ఉంటుంది." అని మోదీ పేర్కొన్నారు.

### ఇరాన్ కొత్త సెక్యూరిటీ చీఫ్ ఎవరంటే?

ఇజ్రాయెల్, అమెరికాతో ఘర్షణలు తీవ్రతరమవుతున్న వేళ ఇరాన్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇరాన్ కొత్త సెక్యూరిటీ చీఫ్‌గా మహమ్మద్ బఘేర్ జోల్ఘదర్‌ను నియమించింది. ఇటీవల ఇజ్రాయెల్ జరిగిన వైమానిక దాడుల్లో మరణించిన అలీ లారిజానీ స్థానంలో మహమ్మద్ బఘేర్‌ను తీసుకొచ్చింది. కాగా, మహమ్మద్ బఘేర్ గతంలో ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్‌లో కమాండర్‌గా పనిచేశారు. అంతేకాకుండా ఇరాన్ ఎక్స్‌పీడియన్సీ కౌన్సిల్ కార్యదర్శిగా వర్క్ చేశారు.

### లారిజానీని అంతమొందించిన ఇరాన్

కాగా, ఇరాన్ అత్యున్నత సైనికాధికారి అలీ లారిజానీని ఇటీవలే ఇజ్రాయెల్ మట్టుబెట్టింది. ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా ఖమేనీ మరణం తర్వాత నుంచి ఇజ్రాయెల్‌కు చిక్కకుండా లారిజానీ అనేక సార్లు స్థావరాలు మార్చారు. అయినప్పటికీ పక్కా నిఘా సమాచారంతో ఐడీఎఫ్ అతడిని హతమార్చింది. ఈ క్రమంలో ఇరాన్‌కు పెద్ద ఎదురుదెబ్బ తగిలినట్లైంది.

### వైమానిక దాడులతో లారిజానీ హతం


కాగా, ఇరాన్‌లో అత్యంత శక్తిమంతమైన నేతల్లో లారిజానీ ఒకరు. ఖమేనీ మరణం తర్వాత నుంచి ఇజ్రాయెల్ అతడ్ని టార్గెట్ చేసేదుందుకు ప్రయత్నించింది. కానీ, లారిజానీ కదలికలను గుర్తించడం అంత సులువు కాదు. శత్రువులకు చిక్కకుండా దాక్కోవడంలో సిద్ధహస్తుడని లారిజానీకి పేరుంది. అందుకు తగ్గట్లుగానే యుద్ధం ప్రారంభమైన రెండు వారాలపాటు రహస్య ప్రాంతంలో ఉంటూ ఇరాన్ సైన్యాన్ని నడిపించారు లారిజానీ. నిఘా వర్గాలకు దొరక్కుండా తరచూ స్థావరాలు మార్చారు. ఈ క్రమంలో లారిజానీని ట్రాక్ చేసేందుకు ప్రత్యేక వ్యవస్థను రంగంలోకి దించింది ఇజ్రాయెల్. ఈ క్రమంలో కుమార్తె ఇంట్లో లారిజానీ ఉన్నట్లు గుర్తించింది. అత్యంత పక్కా సమాచారంతో ఐడీఎఫ్ దళాలు లారిజానీ ఉన్న ప్రాంతంలో వైమానిక దాడులు చేసింది. ఈ దాడుల్లో లారిజానీతో పాటు ఆయన కుమారుడు కూడా చనిపోయారు.

### ఇరాన్ రాయబారి మా దేశాన్ని వీడాలి : లెబనాన్ ప్రభుత్వం

మరోవైపు, పశ్చిమాసియాలో యుద్ధం వేళ లెబనాన్ సంచలన నిర్ణయం తీసుకుంది. ఇరాన్ రాయబారిని తమ దేశం విడిచి వెళ్లాలని ఆదేశించింది. యుద్ధంతో దెబ్బతిన్న ఈ చిన్న దేశంలో టెహ్రాన్ దౌత్య ప్రతినిధి ఆదివారం లోగా దేశం విడిచి వెళ్లాలని, అతడిని అవాంఛనీయ వ్యక్తిగా (పర్సోనా నాన్ గ్రాటా) ప్రకటిస్తున్నట్లు లెబనాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. దీంతో ఇరాన్‌కు షాక్ తగిలినట్లైంది.

## మతం మారితే ఎస్సీ హక్కులు వర్తించవు

### సుప్రీంకోర్టు తీర్పు



**టీ మీడియా, మార్చి 24, న్యూఢిల్లీ :** క్రైస్తవ మతంలోకి మారిన వ్యక్తి ఎస్సీ హక్కులు కోల్పోతారని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థిస్తూ దేశ అత్యున్నత న్యాయస్థానం తీర్పునిచ్చింది. క్రైస్తవ మతంలోకి మారిన వ్యక్తి షెడ్యూల్డ్ కాస్ట్ హక్కులను పొందలేడని గతంలో ఏపీ హైకోర్టు తీర్పు ఇచ్చింది. హైకోర్టు తీర్పును సుప్రీం కోర్టులో సవాలు చేశాడు పిటిషనర్. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీం సమర్థించింది. మత మార్పిడి తర్వాత కూడా ఎస్సీ హక్కులు కొనసాగవని జస్టిస్ పీకే మిశ్రా, జస్టిస్ ఎన్‌వీ అంజారియా నేతృత్వంలోని ధర్మాసనం తీర్పునిచ్చింది.ఏపీకి చెందిన బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం గ్రామంలో చింతాడ ఆనంద్ అనే వ్యక్తి ఎటువంటి అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా చర్చి నిర్వహించడంపై అక్కల రామిరెడ్డి, ఇతరులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో చింతాడ ఆనంద్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం కింద అక్కల రామిరెడ్డి, ఇతరులపై కేసు నమోదు చేశాడు. ఈ కేసును సవాల్ చేస్తే అక్కల రామిరెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. ఆనంద్ అనే వ్యక్తి పాస్టర్‌గా మారాడని, అతను క్రైస్తవ్యాన్ని స్వీకరించాడని తెలిపారు. మతం మారిన ఆనంద్‌కు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు వర్తించవని హైకోర్టు పిటిషన్‌లో పేర్కొన్నారు. "షెడ్యూలు కులాల రాజ్యాంగ 1950 లోని 3వ నిబంధన ప్రకారం హిందువు కాని వ్యక్తి, హిందువులోని ఏ కులానికి చెందిన వాడు కాలేడు. పుట్టుకతో హిందువు అయినప్పటికీ మతం మారడం వల్ల ఆనంద్ షెడ్యూలు కులానికి చెందిన వాడు కాదు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంలోని సెక్షన్లు అతడికి వర్తించవు. హిందూ మతంలోని కుల ప్రస్తావన ప్రపంచవ్యాప్తంగా మహమ్మదీయ , క్రైస్తవ మతాలలో లేదు.. అందుచేత ఆనంద్ ఫిర్యాదు చట్ట వ్యతిరేకం. ఈ కేసు రాజ్యాంగ ఉల్లంఘన కిందికి వస్తుంది." అని అక్కల రామిరెడ్డి తరపు న్యాయవాది కోర్టులో వాదించారు. మరోవైపు.. ఆనంద్ తరపు న్యాయవాది వాదిస్తూ.. "ఆనంద్‌కి ప్రభుత్వం ఇచ్చిన రాజ–హిందు సర్టిఫికేట్ ఉంది. అందువల్ల అట్రాసిటీ చట్టం ఆనంద్‌కి వర్తిస్తుంది." అని వాదించారు. ఇరువురి వాదనలు విన్న ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ హరినాథ్.. మతం మారిన ఎస్సీ వ్యక్తి హిందువు కాలేడని, అతడికి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం వర్తించదని సంచలన తీర్పునిచ్చారు. అక్కల రామిరెడ్డి, ఇతరులపై క్రిమినల్ కేసును కొట్టివేశారు. దీనిపై ఆనంద్ సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. వాదనలు విన్న సుప్రీంకోర్టు హైకోర్టు తీర్పును సమర్థించింది.

## బీజేపీ, కాంగ్రెస్ మాటల యుద్ధం

- ఆరోపణలకు సీతక్క కౌంటర్
- ఉపన్యాసాలతో ప్రజలకు పనిలేదన్న మంత్రి



**టీ మీడియా, మార్చి 24, హైదరాబాద్ బ్యూరో :** అసెంబ్లీ సమావేశాల్లో ఇవాళ బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డికి మంత్రి సీతక్క మధ్య మాటల యుద్ధం సాగింది. బడ్జెట్?పై చర్చ సమయంలో ఆరు గ్యారంటీల అమలు, వికలాంగులు వితంతుల పెన్షన్? పెంపు విషయంలో మహేశ్వర్ రెడ్డి ప్రభుత్వంపై విరుచుకు పడుతూ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కేంద్రప్రభుత్వాన్ని మంత్రులు బద్నాం చేస్తున్నారని, రాష్ట్రానికి కేంద్రం ఎన్ని నిధులు ఇచ్చిందో దానిపై చర్చకు సిద్ధమంటూ సవాల్? చేశారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మహిళలను మోసం చేస్తున్నారని, వాటికి సమాధానం చెప్పకుండా దాటవేసే ధోరణి సరికాదని విమర్శించారు.

### సీతక్క కౌంటర్

వెంటనే స్పందించిన పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క బీజేపీఎల్పీ నేత వాదనలు ఆరోపణలకు కౌంటర్ ఇచ్చారు. పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్న బీజేపీ గత పది సంవత్సరాలుగా వికలాంగులు, వితంతుల పెన్షన్లు పెంచలేదని ఎదురుదాడికి దిగిన సీతక్క, కేంద్రం చేసిన నల్ల చట్టాలపై రాహుల్ గాంధీ పోరాటంతో వెనక్కి తీసుకున్నారని ఎద్దేవా చేశారు. 16 లక్షల కోట్ల బడా పారిశ్రామికవేత్తలకు రుణమాఫీ చేశారు కానీ, రైతు రుణమాఫీ చేయలేదని సీతక్క విమర్శలు గుప్పించారు. వడ్డీ లేని రుణాల మీద తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, కానీ తాము రూ.58 వేల కోట్ల బ్యాంకింగ్ రుణాలు ఇచ్చామని మంత్రి వివరించారు. కేంద్రం ఏ రకంగా మద్దతు ఇవ్వకున్నా ప్రజాసంక్షేమం కోసం నిధులు అధికంగా వెచ్చిస్తున్నామని వెల్లడించారు. కేంద్రంలో ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఉన్నారు రాష్ట్రం నుంచి నిధులు తెచ్చే బాధ్యత మీకు లేదా అని సూటిగా ప్రశ్నించారు.

### ఉపన్యాసాలతో ప్రజలకు పనిలేదు

తాము ఉచిత విద్యుత్, సన్న వడ్లకు బోనస్, నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లు కడుతున్నామని మంత్రి వివరించారు. బీజేపీ నేతల ఊకదంపుడు ఉపన్యాసాలతో ప్రజలకు పనిలేదన్నారు. రైతులకు ప్రతి నెల పెన్షన్? ఇస్తామని బీజేపీ ఇచ్చిన హామీ ఏమైందని ఆమె ప్రశ్నించారు. విదేశాల నుంచి నల్లధనం తెచ్చి అందరి ఖాతాల్లో రూ.15 లక్షలు వేస్తామని, లీటర్ పెట్రోల్ రూ.50కే ఇస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి రాగానే ధరలను ఇష్టారాజ్యంగా పెంచారని మండిపడ్డారు. తెలంగాణ నుంచి పన్నులు కావాలి కానీ తెలంగాణ ప్రజల ప్రయోజనాలు పట్టవా అంటూ ప్రశ్నలు సంధించారు. ప్రభుత్వ ఆర్థిక చేయూతతో నాలుగు లక్షల 70 వేల మంది మహిళలు వ్యాపారాలను ప్రారంభించారని వివరించారు. కోటి మంది మహిళలు కోటీశ్వరులను చేస్తామని సంకల్పంతో పనిచేస్తున్నామని పేర్కొన్నారు. అయినా కూడా ఎగతాళి చేయడం మీకే చెల్లిందని ఎద్దేవా చేశారు.

### మంత్రి వాకిటి శ్రీహరి కౌంటర్

అసెంబ్లీలో బీజేపీ ఎమ్మెల్యేలకు మంత్రి వాకిటి శ్రీహరి గట్టి కౌంటర్ ఇచ్చారు. ప్రపంచ దేశాలు మోకరిల్లి మహాత్మాగాంధీకి దండం పెడుతున్నాయని, అంతటి గొప్ప వ్యక్తి గాంధీజీని చంపిన గాడ్సేను పొగిడితే ఏట్లా? అని ప్రశ్నించారు. గాంధీజీని చంపిన గాడ్సే గొప్పవాడు ఎలా అవుతాడో బీజేపీ నేతలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఆర్ఎస్ఎస్‌ను నిషేధించన సర్దార్ వల్లభాయి పటేల్ గురించి బీజేపీ నేతలు మాట్లాడటం విడ్డూరంగా ఉందంటూ విమర్శించారు.

## జీవన్‌రెడ్డిని బుజ్జగించిన పీసీసీ చీఫ్

- నిర్ణయాన్ని ప్రకటిస్తానన్న మాజీ మంత్రి



**మీడియా, మార్చి 24, హైదరాబాద్ బ్యూరో :** ఉదయం 10 గంటలకు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా విషయంలో తన నిర్ణయాన్ని స్పష్టంగా ప్రకటించనున్నట్లు మాజీ మంత్రి జీవన్‌రెడ్డి తెలిపారు. అంతకుముందు పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్? గౌడ్‌తో భేటీ అయ్యారు. అనంతరం జీవన్‌రెడ్డి మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. తన సమస్య పరిష్కారం కానిదిగా మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యకు పరిష్కారం పార్టీ వద్ద కానీ, తన వద్ద కానీ లేదని వ్యాఖ్యానించారు. పార్టీ మారటం చాలా ఇబ్బందికరంగా ఉందన్నారు.


కాంగ్రెస్ పార్టీతో తనది 40 ఏళ్ల అనుబంధమని ఈ సందర్భంగా జీవన్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. రాజీనామా చేసిన తర్వాత జగిత్యాల నియోజకవర్గ ప్రజలను కలుస్తానని తెలిపారు. ఇన్నాళ్లు కాంగ్రెస్ పార్టీలో కలిసి ఉండి, ఇప్పుడు విడిపోవటం బాధకరమని, తదుపరి భవిష్యత్ నిర్ణయం ఎలా ఉంటుందో తనకు కూడా తెలియదని కీలక వ్యాఖ్యలు చేశారు. కర్మ సిద్ధాంతం ఎటువైపు తీసుకెళుతుందో వేచి చూడాలని చెప్పారు.

### పీసీసీ చీఫ్ భేటీ విఫలం

కాంగ్రెస్ పార్టీపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ లేఖ రాసిన జీవన్‌రెడ్డితో జగిత్యాలలోని తన నివాసంలో మహేశ్ కుమార్ గౌడ్, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్ భేటీ విఫలమయ్యింది. పీసీసీ ఇచ్చిన హామీతో కూడా జీవన్‌రెడ్డి పట్టు వీడలేదు. దీంతో జీవన్‌రెడ్డి ఇంటి నుంచి వారు వెళ్లిపోయారు. మూడు రోజుల క్రితమే మంత్రి శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్ జీవన్‌రెడ్డిని కలిసి నచ్చజెప్పడానికి ప్రయత్నించారు. అయినా మొండిపట్టుతో జీవన్ రెడ్డి 25వ తేదీన కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

## విజయవాడకు మూడు గంటల్లో

- డీపీఆర్ తయారు చేస్తారని అసెంబ్లీలో కోమటిరెడ్డి



**టీ మీడియా, మార్చి 24, హైదరాబాద్ బ్యూరో :** రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ నుంచి హయత్ నగర్ వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంపై కేంద్ర ప్రభుత్వ వార్షిక ప్రణాళికలో చేర్చిన తరువాత డీపీఆర్ తయారు చేస్తారని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. విజయవాడ రహదారి ఎల్బీనగర్ నుంచి హయత్ నగర్ వరకు ట్రాఫిక్ రద్దీగా ఉందని, రామోజీ ఫిల్మ్ సిటీ దాటిన తరువాత ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు కావాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి కోరారు.

**అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి**

శాసనసభ ప్రశ్నోత్తరాల్లో భాగంగా ఎల్బీనగర్ నుంచి హయత్ నగర్ వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంపై ప్రశ్నించారు. అనేక కళాశాలలు ఉన్నాయని, రోడ్డు దాటాలి అంటే ఇబ్బంది పడుతున్నారని, అనేక మంది ప్రమాదానికి గురవుతున్నారని సభ దృష్టికి తీసుకువచ్చారు. తుక్కుగూడ నుంచి శ్రీశైలం వెళ్లే రహదారిని ఆరు లైన్ల రోడ్డుగా విస్తరించాలని కోరారు. శ్రీశైలం జాతీయ రహదారిపై అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తు చేశారు. తాండూరు నియోజకవర్గంలో రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అవేదన వ్యక్తం చేశారు. బుద్దారం, నాగులపల్లి రోడ్లు మంజూరు చేయాలని కోరారు.ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను నిర్మించాలని విజ్ఞప్తి : పనామా వద్ద ఫ్లై ఓవర్ మంజూరు చేయించినందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ వార్షిక ప్రణాళికలో చేర్చిన తరువాత డీపీఆర్ తయారు చేస్తారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారని గుర్తు చేశారు. మంజూరు అయితే చేయించారని కానీ పనులు ఎప్పటి వరకు ప్రారంభిస్తారనేది మంత్రి సమాధానం చెప్పాలని అడిగారు. దేవాలయాలు, మసీదులు, చర్చిల వద్ద ట్రాఫిక్ జామ్ అవుతుందని, ప్రభుత్వం చొరవ తీసుకుని మత సంప్రదాయాలకు అనుగుణంగా మరొక్క చోట స్థలాలు కేటాయిస్తే, ట్రాఫిక్ రద్దీ తగ్గించవచ్చని సూచించారు. అవసరమైన ప్రాంతాల్లో ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలోని రోడ్లను అభివృద్ధి చేయడమే లక్ష్యం : హైదరాబాద్ జంట నగరాల రోడ్లపైనే సభ్యులు మాట్లాడారని, నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ప్రణాళికతో ముందుకు వెళు న్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. ఎల్బీనగర్ నుంచి హయత్ నగర్ వరకు 65 కాలనీలు అక్కడ ఉన్నాయని, దాదాపు 12 లక్షల మంది ఉన్నారని అన్నారు. నాగపూర్ తరహాలో డబుల్ డెక్కర్ రోడ్డు కావాలని నితిన్ గడ్కరీని కోరినట్లు చెప్పారు. డబుల్ డెక్కర్ రోడ్డు ప్రపోజల్స్ పంపడం జరిగిందని మూడు, నాలుగు నెలల్లో మంజూరు చేయించుకుని, ఆరు నెలల్లో పనులు ప్రారంభించేలా చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు. రోడ్డు ప్రమాదాలు పెరిగిపోతున్నాయని, తెలంగాణ రాష్ట్రంలోని రోడ్లను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఏపీలోని విజయవాడకు రెండు, మూడు గంటల్లో చేరే విధంగా 6 లైన్ రోడ్?తో పాటు డబుల్ డెక్కర్ రోడ్డు మంజూరు చేయించుకున్నామని వివరించారు.

# ముగ్గురు యువకులను ఉగ్రవాదం వైపు

- హైదరాబాద్ యువతి సూత్రధారి

**టీ మీడియా, మార్చి 24, విజయవాడ :**
ఏపీలో ఉగ్రలింకులు కలకలం రేపాయి. ఉగ్రవాద కార్యకలాపాలతో సంబంధాలున్నాయనే అనుమానంతో విజయవాడలో ముగ్గురు యువకులను ఏపీ కౌంటర్ ఇంటెలిజెన్స్ పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. వించిపేటకు చెందిన ఇద్దరు 21 ఏళ్ల యువకులతో పాటు, భవానీపురానికి చెందిన 20 ఏళ్ల యువకుడిని అరెస్టు చేసి రహస్యంగా విచారిస్తున్నారు.దేశవ్యాప్తంగా ఉగ్రమూలాలపై కేంద్ర నిఘా సంస్థల హెచ్చరికల నేపథ్యంలో రాష్ట్ర కౌంటర్ ఇంటెలిజెన్స్ అధికారులు నిరంతర నిఘా పెట్టారు. ఇందులో భాగంగా సోషల్‌మీడియా కార్యకలాపాలపైనా దృష్టిసారించారు. ఈ క్రమంలో ముగ్గురు యువకులు ఉగ్రవాద సంస్థలకు అనుకూలంగా పోస్టులు పెడుతున్నట్లు గుర్తించారు. దీంతో వెంటనే రంగంలోకి దిగిన ఇంటెలిజెన్స్ పోలీసులు.. వారి నివాసాల్లో సోదాలు నిర్వహించారు. అనంతరం వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి సెల్‌ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు.

**సోషల్‌మీడియా పోస్టులతో గుట్టురట్టు**



కాగా, విదేశాల్లో ఉగ్రవాద చర్యలకు ఆకర్షితులై సోషల్‌మీడియాలో పోస్టులు పెట్టినట్లుగా ముగ్గురు యువకులు ప్రాథమిక విచారణలో అంగీకరించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వీరిని రహస్యప్రదేశంలో విచారిస్తున్నారు. వీరికి ఏ ఉగ్రవాద సంస్థలతో సంబంధాలు ఉన్నాయి? వీరిని ఉగ్రవాదం వైపు ఎవరు ప్రేరేపిస్తున్నారు? వీరికి సోషల్‌మీడియా లింకులు ఎలా వస్తున్నాయన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

**హైదరాబాద్‌తో టెర్రర్ లింకులు!**

విజయవాడ టెర్రర్‌కు హైదరాబాద్‌తో సంబంధాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఉగ్ర కార్యకలాపాలతో సంబంధాలు ఉన్నాయని అనుమానిస్తున్న ముగ్గురు యువకులకు హైదరాబాద్‌కు చెందిన మహిళతో సంబంధాలు ఉన్నట్లుగా సమాచారం. ఆ మహిళే కీలక సూత్రధారి అని పోలీసులు భావిస్తున్నారు. విజయవాడలో ముగ్గురు అనుమానితుల్ని అరెస్టు చేసిన వెంటనే.. ఆమె పరారవ్వడం ఇప్పుడు పలు అనుమానాలకు తావిస్తోంది.

# మిలిటరీలో పర్మనెంట్ కమిషన్‌కు మహిళా ఆఫీసర్లూ అర్హులే -సుప్రీంకోర్టు

**టీ మీడియా, మార్చి 24, న్యూఢిల్లీ:**



సైనిక దళాల్లోని పర్మనెంట్ కమిషన్ అంశంపై ఇవాళ సుప్రీంకోర్టు కీలక తీర్పును వెలువరించింది. మహిళా మిలిటరీ ఆఫీసర్లు పర్మనెంట్ కమిషన్‌కు అర్హులు అని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. ఈ కేసు విషయంలో సుప్రీం కోర్టు అసాధారణ అధికారులను వినియోగించుకున్నది. షార్ట్ సర్వీస్ కమీషన్(ఎస్ఎస్సీ) కింద రిక్రూట్ అయిన మహిళా ఆఫీసర్లు పర్మనెంట్ కమిషన్ పొందేందుకు అర్హులని కోర్టు తన తీర్పులో పేర్కొన్నది. మిలిటరీ ప్రమోషన్ల విధానంలో ఉన్న వ్యవస్థీకృత లోపాలను కోర్టు ఎత్తి చూపింది. మహిళా ఎస్ఎస్సీ ఆఫీసర్లకు పర్మనెంట్ కమిషన్‌ను ఇవ్వకపోవడం విధాన నిర్ణయం లోపమని కోర్టు చెప్పింది. ప్రతి ఏడాదికి కేవలం 250 మంది మహిళా ఆఫీసర్లకు పర్మనెంట్ కమిషన్ ఇవ్వాలన్న నిబంధనను కూడా కోర్టు కొట్టిపారేసింది. ఆ నిర్ణయం ఏకపక్షంగా ఉందని, దాంట్లో పవిత్రత లేదని కోర్టు పేర్కొన్నది. సుప్రీంకోర్టు ఇచ్చిన తాజా తీర్పు మిలిటరీలో లింగ సమానత్వాన్ని సూచిస్తున్నది. పర్మనెంట్ కమిషన్ పొందినవారు రిటైర్మెంట్ వయసు వరకు విధులు నిర్వర్తించవచ్చు. సైన్యంలో ఉన్నత పదవులను గతంలో కేవలం పురుషులకు మాత్రమే ఇచ్చేవారు. అయితే తాజా తీర్పుతో మహిళలకు కూడా అత్యున్నత హోదా దక్కే అవకాశాలు ఉన్నాయి. పర్మనెంట్ కమిషన్ అనేది తమకే ఉంటుందన్న భావనలో మేల్ షార్ట్ సర్వీస్ కమిషన్ ఆఫీసర్లు ఉండరాదు అని కోర్టు చెప్పింది. మహిళా ఆఫీసర్ల పట్ల ఉన్న వివక్ష.. అది విధాన రూపకల్పన లోపమని చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. మహిళా ఆఫీసర్లకు చెందిన వార్షిక విశ్వసనీయ నివేదిక(ఏసీఆర్)లను మిలిటరీ ఆఫీసర్లు చాలా తేలికగా తీసుకుంటున్నట్లు కోర్టు చెప్పింది.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- ఎస్సై అరవింద్ కుమార్

**టీ మీడియా, మార్చి 24, టేక్మాల్ ప్రతినిధి:**



మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలో రాజీ పడదగిన కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవడానికి ఈ నెల 28న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని టేక్మాల్ ఎస్సై అరవింద్ కుమార్ సూచించారు.మంగళవారం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, కోర్టుల్లో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న కేసులను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవడానికి లోక్ అదాలత్ ఒక ఉత్తమ వేదిక అని తెలిపారు.కక్షిదారులు, అర్జీదారులు పరస్పర అంగీకారంతో రాజీ పడితే, అప్పటికప్పుడే కేసులను ముగించుకోవచ్చని పేర్కొన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, ఈ-పెట్టి కేసులు వంటి వాటిని తక్కువ జరిమానాతో ఈ లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు.ఈ నెల 24 నుండి 28 వరకు అల్లాదుర్గం కోర్టులో ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. దీని వల్ల సమయం, డబ్బు ఆదా అవ్వడమే కాకుండా, మనశ్శాంతి కూడా లభిస్తుందని చెప్పారు.మరిన్ని వివరాల కోసం లేదా సందేహాలుంటే టేక్మాల్ పోలీస్ స్టేషన్ నంబర్లు 8712657885, 8712657918లను సంప్రదించాలని కోరారు. చట్టపరమైన చిక్కుల నుండి విముక్తి పొందేందుకు ఈ సువర్ణ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## పోలీసుల బందోబస్తు మధ్యన సిలిండర్ల పంపిణీ

**టీ మీడియా, మార్చి 24, నారాయణపేట:**




ప్రభుత్వాలు ముందస్తు చర్యలు చేపట్టడంలో విఫలమవడంతో ప్రజలకు గ్యాస్ కష్టాలు తప్పడం లేదు. తాజాగా నారాయణపేట జిల్లా ధన్వాడ మండల కేంద్రంలో గ్యాస్ సిలిండర్ల కొరత కారణంగా ఉద్రిక్తత నెలకొన్నది. ఈ నేపథ్యంలో మంగళవారం పోలీసుల పహారా మధ్య గ్యాస్ పంపిణీ చేపట్టారు.ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న 60 మంది వినియోగదారులకు సిలిండర్లు అందజేశారు. ఒక్కసారిగా డిస్ట్రిబ్యూటర్లపై ఒత్తిడి పెరగడంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

## పొలం గట్టు వెంబడి దుర్వాసన

- పాశవిక ఘటన

**టీ మీడియా మార్చి 24, కర్నూలు :**



కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో అత్యంత పాశవిక ఘటన వెలుగులోకి వచ్చింది. గుర్తు తెలియని దుండగులు ఒక యువకుడిని పెట్రోల్ పోసి తగులబెట్టి దారుణ హత్యకు పాల్పడ్డారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. ఎమ్మిగనూరు పట్టణ శివారుల్లోని ఎర్రకోట గ్రామం సమీపంలో ఉన్న ఓ జిన్నింగ్ మిల్లు ఎదురుగా ఉన్న పొలంలో యువకుడి మృతదేహం కాలిపోయిన స్థితిలో కనిపించింది. దీంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.ఎర్రకోట గ్రామం సమీపంలోని జిన్నింగ్ మిల్లు ఎదురుగా ఉన్న పంటపొలాల్లో దుండగులు, ఒక యువకుడిపై పెట్రోల్ పోసి నిప్పు పెట్టారు. దీంతో పూర్తిగా కాలిబూడిదైన యువకుడిని స్థానికులు గమనించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే స్పందించారు. ఎమ్మిగనూరు డీఎస్పీ భార్గవి తన సిబ్బందితో కలిసి ఘటనా స్థలాన్ని స్వయంగా పరిశీలించారు. మరణించిన వ్యక్తి వయస్సు సుమారు 25 నుండి 30 ఏళ్ల మధ్య ఉంటుందని పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. మృతదేహానికి పోస్టుమార్టమ్ నిర్వహించి దర్యాప్తు చేపట్టారు.
ఈ హత్య ను ఎక్కడో చేసి ఇక్కడకు తెచ్చి మృతదేహాన్ని కాల్చివేశారా? లేక ఇక్కడే సజీవ దహనం చేశారా? అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పాత కక్షల వల్ల ఈ హత్య జరిగిందా? లేక మరే ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బాధితుడు ఎవరనేది గుర్తిస్తే కేసులో పురోగతి లభిస్తుందని పోలీసులు భావిస్తున్నారు. యువకుడిని అతి దారుణంగా కాల్చి చంపారని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని డీఎస్పీ భార్గవి తెలిపారు. త్వరలో నిందితులను పట్టుకుని, హత్య వెనుక ఉన్న నిజాలను నిగ్గు తేలుస్తామని డీఎస్పీ వెల్లడించారు.

## అలంకారప్రాయంగా చేపల మార్కెట్

- రోడ్డుపై విక్రయాలు

**టీ మీడియా, మార్చి 24, వనపర్తి బ్యూరో :**




వనపర్తిలో నిర్మించిన చేపల మార్కెట్ సరైన నిర్వహణ లేక నిరుపయోగంగా మారింది. కమాన్ చౌరస్తాలో నిర్మించిన మార్కెట్ మూతపడటంతో వ్యాపారులు ప్రధాన రహదారులపైనే చేపల విక్రయాలు కొనసాగిస్తున్నారు. దీంతో ట్రాఫిక్ సమస్యలు తీవ్రంగా పెరుగుతున్నాయి. తాళ్ల చెరువు వాగు వద్ద నిర్మించిన చేపల మార్కెట్ భవనం కూడా మూతపడిన స్థితిలోనే ఉంది. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా కోట్ల రూపాయలతో నిర్మించిన ఈ మార్కెట్లు ప్రజలకు ఉపయోగపడకుండా ఉన్నాయి. సరైన నిర్వహణ లేకపోవడం ప్రధాన కారణంగా భావిస్తున్నారు.కొత్త బస్టాండ్, మరెమ్మ కుంట, గాంధీ చౌక్ తదితర ప్రధాన ప్రాంతాల్లో రోడ్ల పక్కనే చేపలు, కూరగాయలు విక్రయిస్తున్నారు. ప్రారంభంలో కొంతకాలం మార్కెట్‌లో వ్యాపారం చేసిన వ్యాపారులు, అనంతరం తిరిగి రోడ్డుపైకి వచ్చి వ్యాపారం చేస్తున్నారు. దీంతో నిర్మించిన దుకాణాలు పూర్తిగా నిరుపయోగంగా మారడంతో మున్సిపాలిటీకి ఆదాయం నష్టం జరుగుతోంది.అధికారులు వెంటనే స్పందించి ఈ చేపల మార్కెట్లను వినియోగంలోకి తీసుకురావాలని, తద్వారా వ్యాపారులకు, ప్రజలకు సౌకర్యం కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

## కలుషిత ఆహారం సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలి

- అదనపు కలెక్టర్ ఎన్. ఖీమ్య నాయక్

**టీ మీడియా, మార్చి 24, వనపర్తి బ్యూరో:**





వనపర్తి జిల్లాలోని అన్ని సంక్షేమ వసతి గృహాలు, విద్యాసంస్థల్లో విద్యార్థులు కలుషిత ఆహారం బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఎన్. ఖీమ్య నాయక్ సంక్షేమ శాఖల అధికారులను ఆదేశించారు.మంగళవారం తన ఛాంబర్‌లో అన్ని సంక్షేమ శాఖల అధికారులు, కే.జి.బి.వి., ఫుడ్ సేఫ్టీ అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని అన్ని వసతి గృహాలు, అంగన్వాడీ కేంద్రాలు, కే.జి.బి.వి లు మరియు పాఠశాలల్లో వాడుతున్న ఆహార పదార్థాలు, తాగునీరు, పరిసరాల పరిశుభ్రతను సమగ్రంగా పరిశీలించాలని సూచించారు. ఆహార పదార్థాల నమూనాలను సేకరించి ఫుడ్ సేఫ్టీ అధికారికి పరీక్షల నిమిత్తం పంపించాలని ఆదేశించారు. ఎక్కడైనా విద్యార్థులు కలుషిత ఆహారం కారణంగా అనారోగ్యానికి గురయ్యారని తేలితే సంబంధిత శాఖ అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సంక్షేమ శాఖల అధికారులు ప్రతిరోజూ ఒక మండలాన్ని సందర్శించి, అక్కడి పాఠశాలలు మరియు సంక్షేమ హాస్టళ్లలో ఆహార నాణ్యతను పరిశీలించాలని సూచించారు. విద్యార్థులకు అందించే మాంసాహార పదార్థాల నాణ్యతపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. గడువు తీరిన ఆహార పదార్థాలు ఎక్కడైనా కనబడితే వెంటనే తొలగించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ కరుణాకర్, వివిధ సంక్షేమ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మైనింగ్ శాఖపై ప్రజా భవన్‌లో ఫిర్యాదు

- డా.సతీష్ యాదవ్

**టీ మీడియా, మార్చి 24, వనపర్తి బ్యూరో:**



హైదరాబాద్‌లోని సీ.ఎం ప్రజావాణిలో ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నారెడ్డికి అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డా. సతీష్ యాదవ్ వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా డా. సతీష్ యాదవ్ మాట్లాడుతూ, గత రెండు సంవత్సరాలుగా వనపర్తిలోని గుట్టలను అక్రమంగా తవ్వుతున్న వారిని కొందరు ప్రజాప్రతినిధులు, అధికారులు అండదండలు అందిస్తున్నారని ఆరోపించారు. ఈ అక్రమ తవ్వకాల ద్వారా కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారని, వారిపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అలాగే, వనపర్తి అనే పేరు అక్కడి కొండలు, అడవుల ఆధారంగా ఏర్పడిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి మైబూస్, గోపాల్ రావు, బాలస్వామి, శేఖర్ నాయక్, ఎంఐఎం నాయకులు, సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న కారణాలకే ఇలాంటివి వద్దు బ్రో..

**టీ మీడియా మార్చి 24, నిర్మల్**



చిన్న చిన్న సమస్యలకే యువత ప్రాణాలు తీసుకుంటున్న ఘటనలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. తల్లిదండ్రులు మందలించారని, కోరికలు నెరవేర్చలేదని, ప్రేమ విఫలమైందని వంటి కారణాలతో తీవ్ర నిర్ణయాలకు దిగుతున్నారు. ఇలాంటి విషాద ఘటన నిర్మల్ జిల్లా కడెం మండలం సారంగపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పోతరాజు రమేష్‌కు ఇద్దరు కుమారులు ఉండగా, చిన్న కుమారుడు రాకేష్ (27) ఇంటి వద్దే ఉంటూ వ్యవసాయ పనులు చేసేవాడు.ఇటీవల తన స్నేహితులు బైక్‌లపై తిరుగుతుండటంతో, తనకూ బైక్ కొనివ్వాలని రాకేష్ తల్లిదండ్రులను పదే పదే అడుగుతున్నాడు. దీనికి తండ్రి రమేష్ పంట కోత పూర్తయ్యాక, పంట అమ్మిన డబ్బులతో తప్పకుండా బైక్ కొనిస్తానని చెప్పుతూ వచ్చాడు. అయితే వెంటనే బైక్ కొనివ్వకపోవడంతో రాకేష్ తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. ఆదివారం సాయంత్రం బయటకు వెళ్తున్నానని చెప్పి వెళ్లిన రాకేష్, రాత్రి అయినా ఇంటికి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు ఫోన్ చేసినా స్పందించకపోవడంతో ఆందోళనకు గురయ్యారు. చివరకు పొలం వద్ద ఉన్నాడేమోనని వెతుక్కుంటూ వెళ్లిన తండ్రికి షాకింగ్ దృశ్యం కనిపించింది.పొలం సమీపంలోని చెట్టుకు రాకేష్ ఉరి వేసుకుని మృతదేహంగా కనిపించాడు. ఈ దృశ్యం చూసి తండ్రి అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. సమాచారం అందుకున్న స్థానికులు, కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకుని బోరున విలపించారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## పన్నులు చెల్లించి మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలి

**టీ మీడియా, మార్చి 24, ఆత్మకూరు:**



వనపర్తి జిల్లా ఆత్మకూర్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపాలిటీ పరిధిలో ఆస్తి పన్ను (ప్రాపర్టీ టాక్స్) బకాయిల వసూళ్లపై మున్సిపల్ కమిషనర్ చికినే శశిధర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, తెలంగాణ మున్సిపాలిటీస్ యాక్ట్, 2019 ప్రకారం ఆస్తి పన్ను ప్రతి సంవత్సరం జూన్ 30 (మొదటి అర్ధభాగం), డిసెంబర్ 31 (రెండవ అర్ధభాగం)లోపు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. గడువు దాటిన పక్షంలో బకాయి మొత్తంపై నెలకు 2 శాతం చక్రవడ్డీ విధించబడుతుందని పేర్కొన్నారు.పన్ను చెల్లించని వారికి డిమాండ్ నోటీసులు జారీ చేయబడతాయని, నోటీసు అందిన 15 రోజుల్లోపు బకాయిలు చెల్లించకపోతే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సెక్షన్ 87 ప్రకారం చరాస్తుల జప్తు, అవసరమైతే ఆస్తి అటాచ్‌మెంట్ చేసి బహిరంగ వేలం ద్వారా బకాయిల వసూలు చేసే చర్యలు చేపట్టబడతాయని తెలిపారు. అలాగే, సెల్ఫ్ అసెస్‌మెంట్‌లో ఇంటి విస్తీర్ణం లేదా వినియోగంపై తప్పుడు సమాచారం ఇచ్చి పన్ను తక్కువగా చెల్లించినట్లయితే, వాస్తవ పన్నుతో పాటు 25 రెట్లు వరకు వన్-టైమ్ పెనాల్టీ విధించే అవకాశం ఉందని స్పష్టం చేశారు.పట్టణ ప్రజలందరూ తమ ఆస్తి పన్నులను తక్షణమే చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

## స్విగ్గీ షాకింగ్ నిర్ణయం

- కస్టమర్లకు మరింత భారం

**టీ మీడియా, మార్చి 24, న్యూఢిల్లీ :**




ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ స్విగ్గీ కస్టమర్లకు షాకిచ్చింది. కస్టమర్ల నుండి ఒక్కో ఆర్డర్‌కు వసూలు చేసే ప్లాట్‌ఫామ్ ఫీజును ప్రస్తుతం ఉన్న రూ. 14.99 నుండి రూ. 17.58కి (జీఎస్టీతో కలిపి) పెంచింది. జొమాటో తన ప్లాట్‌ఫామ్ ఫీజును ఒక్కో ఆర్డర్‌కు రూ. 2.40 పెంచి రూ. 14.90కి చేర్చిన కొద్ది రోజులకే ఈ పెంపు చోటుచేసుకుంది. ఆగస్టు 2025లో ఆర్డర్లు పెరిగిన దృష్ట్యా స్విగ్గీ కొన్ని ప్రాంతాల్లో ఫీజును రూ.12 నుంచి రూ.14కు పెంచింది. ఇది సుమారు 17% పెరుగుదల. స్విగ్గీ షేర్లు 2.90% పెరిగి రూ. 280.40కి చేరాయి.ప్లాట్‌ఫామ్ ఫీజు అనేది ఈ ప్లాట్‌ఫామ్‌ల కస్టమర్లు తమ ఫుడ్ డెలివరీ ఆర్డర్లపై చెల్లించే ఒక స్థిరమైన రుసుము. ప్లాట్‌ఫామ్ ఫీజులు అంటే ఒక కంపెనీ ప్లాట్‌ఫామ్‌ను ఉపయోగించినందుకు విధించే రుసుములు. ఫుడ్ డెలివరీ బిల్లులో ఇవి చిన్న భాగమే అయినా, చాలా ముఖ్యమైనవి. ఈ ఫీజులు విడివిడిగా చూస్తే పెద్దగా అనిపించకపోయినా, తరచుగా ఉపయోగించే వినియోగదారులకు మరింత భారం కానుంది.

## మున్సిపాలిటీని సందర్శించిన అదరపు కలెక్టర్

**టీ మీడియా, మార్చి 24 ,ఆత్మకూర్ :**



వనపర్తి జిల్లా ఆత్మకూరు మున్సిపాలిటీకి సిడిఎంఏ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, ప్రజా పాలన – ప్రగతి ప్రణాలిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమం కింద అదనపు కలెక్టర్ ఖేమ్లా నాయక్ ఆత్మకూరు మున్సిపాలిటీని సందర్శించి, 100% పన్ను వసూలు చేయాలని, అలాగే పన్ను వసూలు, నీటి పన్ను వసూలు వ్యాపార లైసెన్సుల కోసం ప్రత్యేక డ్రైవ్‌లను వృత్తి వ్యాపార పన్ను, నీటి పన్ను, వివిధ రకాల పన్నులు కట్టి ఆత్మకూర్ మున్సిపాలిటీ ని అభివృద్ధి పథంలో తీసుకుపోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. మున్సిపాలిటీలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చికెనే శశిధర్ ,సిబ్బంది అందరూ పాల్గొన్నారు.


## సర్పంచ్ ఇంటికి నిప్పంటించిన దుండగుడు

- పలువురికి తీవ్ర గాయాలు

**టీ మీడియా, మార్చి 24, వికారాబాద్ :**



వికారాబాద్ జిల్లా పరిగి మండలం రూప్ సింగ్ తాండాలో దారుణం చోటు చేసుకుంది. సర్పంచ్ రమణి బాయి కుటుంబంపై హత్యాయత్నానికి పాల్పడటం స్థానికంగా కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే.. అనార్ సింగ్ అనే వ్యక్తి మంగళవారం తెల్లవారుజామున ఇంటి పైకప్పు నుంచి నిప్పంటించడంతో సర్పంచ్‌తో పాటు ఆమె భర్త హన్మంత్ నాయక్, కుమారుడు వెంకటేష్‌లకు తీవ్ర గాయాలయ్యాయి.మరో కుమారుడు శివకు స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన వారి పరిస్థితి విషమంగా ఉండటంతోహైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు హాస్పిటల్‌కు తరలించారు. కుటుంబ కలహాలు, ఆస్తి తగాదాలే దాడికి కారణమని సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## అత్యాచారం ప్రయత్నం 7 ఏళ్ల జైలు శిక్ష

- మరో కేసులో 20 ఏళ్ల శిక్ష
- జిల్లా ఎస్పీ సునీత రెడ్డి

**టీ మీడియా, మార్చి 24, వనపర్తి బ్యూరో :**
గోపాల్‌పేట్ మండలం ఏదుల గ్రామంలో 2023 అక్టోబర్ 31 రాత్రి జరిగిన ఘటనలో, బాలికపై అత్యాచారం చేయడానికి యత్నించిన నిందితుడు సింగం శివుడికి కోర్టు 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.20,000 జరిమానా విధించింది.ఈ కేసులో సమర్థవంతంగా పనిచేసిన ఎస్సై జగన్, కోర్టు లైజనింగ్ అధికారి కె. సత్యం, కోర్టు కానిస్టేబుల్ రమేష్ నాయక్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ తదితరులను జిల్లా ఎస్పీ అభినందించారు.

**నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష**

గోపాల్‌పేట్ మండలం లక్ష్మితాండాలో మైనర్ బాలికపై అత్యాచారం చేసిన నిందితుడికి వనపర్తి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.ఆర్. సునీత 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.30,000 జరిమానా విధిస్తూ మంగళవారం తీర్పు ఇచ్చినట్లు జిల్లా ఎస్పీ సునీత రెడ్డి తెలిపారు.లక్ష్మితాండాకు చెందిన 9వ తరగతి చదువుతున్న మైనర్ బాలిక ఒంటరిగా నడుచుకుంటూ వెళుతున్న సమయంలో, అదే తండాకు చెందిన నిందితుడు ఆమెను బలవంతంగా గ్రామం బయటకు తీసుకెళ్లి అత్యాచారం చేశాడు.

# ప్రతీ ఇంటికి మంచినీటి కనెక్షన్



- ఏపీ ప్రభుత్వం సూపర్ న్యూస్

**టీ మీడియా, మీడియా, మార్చి 24, అమరావతి:** ఏపీలో మంచినీటి సమస్యను తొలగించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇక నుంచి ప్రతీ ఇంటికి మంచినీటి కుళాయి కనెక్షన్ అందించాలనే లక్ష్యం పెట్టుకుంది. హర్ ఘర్ జల్ కార్యక్రమంలో భాగంగా జల జీవన్ మిషన్ 2.0 అమలుపై దృష్టి పెట్టింది. ఈ మిషన్‌లో భాగంగా రాష్ట్రంలోని ప్రతీ ఇంటికి తాగునీటి కుళాయి కనెక్షన్ ఇవ్వనున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఈ కార్యక్రమం అమలుపై కేంద్రంతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంతకం చేశాయి. ఢిల్లీలో ఈ కార్యక్రమం జరగ్గా.. సీఎం చంద్రబాబు సచివాయలంలోని క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్ విధానంలో పాల్గొన్నారు. హర్ ఘర్ జల్ సాకారం చేసేలా ఈ ఎంవోయూ జరిగినట్లు చంద్రబాబు తెలిపారు. 2028 నాటికి రాష్ట్రంలోని ప్రతీ ఇంటికి కుళాయి కనెక్షన్ అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

### నిరంతర తాగునీటి సరఫరా

నిరంతరంగా తాగునీటి అందించేందుకు ప్రతీ ఇంటికి కుళాయి కనెక్షన్ ఏర్పాటు చేస్తారు. గతంలో జల్ జీవన్ మిషన్ పథకం ఉండగా.. దీనిని 2028 వరకు పొడిగిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా ప్రతీ ఇంటికి తాగునీటి సౌకర్యం అందించడమే ఈ పథకం లక్ష్యం. చాలా గ్రామాల్లో ఇప్పటికీ తాగునీటి సౌకర్యం లేదు. దీంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యను తొలగించేందుకు ప్రభుత్వం జల జీవన్ మిషన్‌ను ప్రారంభించింది. ఈ పథకం ద్వారా తాగునీటి కష్టాలను తొలగించాలనే లక్ష్యం పెట్టుకుంది. అందుకనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తుంది. ఈ మిషన్ అమలు చేసేందుకు ముందుకొచ్చే రాష్ట్రాలతో ఒప్పందం కుదుర్చుకుంటుంది. ఈ పథకంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ వాటా కొంత ఉంటుంది. ఇక రాష్ట్ర ప్రభుత్వం మరికొన్ని నిధులు కేటాయించి పథకం అమలు చేయాల్సి ఉంటుంది. చాలా రాష్ట్రాలు ఈ పథకం అమలు చేసేందుకు ముందుకొచ్చాయి.

### కేంద్రం నుంచి సహకారం

జల జీవన్ మిషన్ 2.0 అమలుకు ఏపీ ప్రభుత్వానికి అనుమతులు ఇచ్చినట్లు కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ తెలిపారు. తొలి విడతలో 16 కోట్ల మంది ఇళ్లకు కుళాయి కనెక్షన్ ఇచ్చామని, మరో 3 కోట్ల ఇళ్లకు అందించాల్సి ఉందన్నారు. ప్రాజెక్టులో ఉన్న కొన్ని లోపాలను సవరించిన తర్వాత చేపడతామని తెలిపారు. దాదాపు 9 కోట్ల మంది మహిళలకు నీటి సమస్య తప్పుతుందన్నారు. కాగా ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా వర్చువల్‌గా పాల్గొన్నారు. 2028 నాటికి రాష్ట్రంలో ప్రతీ ఇంటికి మంచినీటి కుళాయి కనెక్షన్ ఇస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వంతో ఒప్పందం కీలక అడుగు అని అభివర్ణించారు.



## మహనీయుల జయంతోత్సవ కమిటీ చైర్మన్‌గా చెన్న కుమారస్వామి

**టి మీడియా, మార్చి 24, ఎండపల్లి:**
స్వతంత్ర భారతంలో సామాజిక అసమానతల నిర్మూలనకు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం అహర్నిశలు శ్రమించిన మహనీయుల త్యాగాలు చిరస్మరణీయమని పలువురు వక్తలు కొనియాడారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్, మహాత్మా జ్యోతిబా పూలే జయంతోత్సవాలను పురస్కరించుకుని ఏప్రిల్ మాసంలో నిర్వహించనున్న ఉత్సవాల కోసం ఎండపల్లి మండల స్థాయి నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాజారాంపల్లిలోని ఎస్.ఆర్. గార్డెన్‌లో దళిత సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో, కొండాపూర్ గ్రామానికి చెందిన చెన్న కుమారస్వామిని జయంతోత్సవ కమిటీ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల జయంతోత్సవ కమిటీలో పలువురు సభ్యులు బాధ్యతలు స్వీకరించారు:
చైర్మన్: చెన్న కుమారస్వామి, గౌరవ అధ్యక్షులు: మంతెన లక్ష్మణ్, కోడి గంగయ్య, చుంచు మల్లేష్ ఉపాధ్యక్షులు: రెడ్డిమల్ల తిరుపతి, చీమల కనకయ్య, దూడ భూమయ్యప్రధాన కార్యదర్శులు: మంతెన సంజీవ్, దేవి రవీందర్, గజ్జల రాజేశం, వడ్కపురం రవి, నేతరి మల్లేశం, ఆరెల్లి మహేష్, చొప్పదండి లక్ష్మణ్సలహాదారులు: బోయిని మధు, ఆరెల్లి అనిల్కోశాధికారి: వడ్కపురం అశోక్సంయుక్త కార్యదర్శులు: బెంబడి నరేష్, ఓరగంటి నాగేష్, దావుల అనిల్సహాయ కార్యదర్శులు: చిలుక అనిల్, మంతెన స్వామి, ఉప్పులేటి మారుతి, పాక రవీందర్ప్రచార కార్యదర్శులు: గౌరి చిరంజీవి, జంగిలి హనుమాన్లు, దొనకొండ శంకర్, కనుకుట్ల రఘువర్ధన్ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు మన్నె జితేందర్, గుమ్మడి లక్ష్మీనారాయణ, చిన్న సత్తయ్య, కుశనపల్లి రాయమల్లు, దూటా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## పాలమూరు, రంగారెడ్డి సాగునీటితో జలకళ

- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**టీ మీడియా, మార్చి 24, వనపర్తి బ్యూరో:**
కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పరిధిలోని గుడిపల్లి రిజర్వాయర్‌ను రైతులతో కలిసి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కల్వకుర్తి పరిధిలో పంటలకు మరో 45 రోజుల పాటు నీరు అందించాల్సిన అవసరం ఉందన్నారు. శ్రీశైలం నీటిని చుక్క చుక్కగా సద్వినియోగం చేసుకోవాలని, అన్ని ప్రాంతాలకు సమానంగా నీరు అందించాలని సూచించారు. కల్వకుర్తి మోటార్లతో 240 రోజుల పాటు నీటిని పంపింగ్ చేయవచ్చని తెలిపారు. ఇదే విధంగా పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టును కూడా రూపకల్పన చేసినట్లు చెప్పారు. పాలమూరు ప్రాంతానికి చెందిన వ్యక్తిగా ఈ ప్రాజెక్టును నిలిపివేయడమే కాకుండా దుష్ప్రచారం చేస్తున్నారని రేవంత్‌పై విమర్శలు గుప్పించారు. నీటి లభ్యత లేని జూరాల వద్ద ప్రాజెక్టు నిర్మాణం చేయాలని చెప్పడం రైతులను మోసం చేయడమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, భీమయ్య, సురేందర్ రెడ్డి, శివరామ్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, రఘుపతి రెడ్డి, వనం రాములు, పృథ్వీ రాజ్, బి. బాలరాజు, వేణు యాదవ్, తిరుపతయ్య, మాణిక్యం, ధర్మా నాయక్, మురళీ సాగర్, ప్రేమ్ నాథ్ రెడ్డి, సూర్యవంశం గిరి, ఇమ్రాన్, హేమంత్ ముదిరాజ్, స్వాతి హరిబాబు, బాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి

**టీ మీడియా, మార్చి 24, టేక్మాల్ ప్రతినిధి:**



కాంగ్రెస్ యువ నాయకుడు సర్వాణి లక్ష్మణ్ మాట్లాడుతూ యువత గ్రామీణ ప్రాంతాల్లో క్రీడల పట్ల ఆసక్తి పెంచుకుని జాతీయ స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. టేక్మాల్ మండలంలోని తంప్లూర్ గ్రామంలో ఉగాది ఉత్సవాలు మరియు శ్రీ దుర్గామాత జాతర సందర్భంగా నిర్వహించిన గ్రామ స్థాయి కబడ్డీ టోర్నమెంట్‌ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని, ప్రతిభావంతులైన క్రీడాకారులకు తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు. హోరాహోరీగా సాగిన ఫైనల్ పోరుఈ టోర్నమెంట్‌లో పలు జట్లు పాల్గొనగా, ఫైనల్ మ్యాచ్ చరణ్ యాదవ్ జట్టు ఆకుల హర్షవర్ధన్ జట్టు మధ్య హోరాహోరీగా జరిగింది. చివరి వరకు ఉత్కంఠగా సాగిన ఈ పోరులో చరణ్ యాదవ్ జట్టు అద్భుత ప్రతిభ కనబర్చి విజేతగా నిలిచింది. ప్రథమ బహుమతిగా విజేత జట్టుకు సర్వాణి లక్ష్మణ్ విన్నర్స్ ట్రోఫీతో పాటు రూ. 5,000 నగదు బహుమతిని అందజేశారు. ద్వితీయ బహుమతిగా రన్నరప్ జట్టైన ఆకుల హర్షవర్ధన్ జట్టుకు గాజరబోయిన శ్రీనివాస్, గాజరబోయిన నారాయణ యాదవ్‌లు రన్నర్స్ ట్రోఫీతో పాటు రూ. 3,000 నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, క్రీడాభిమానులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. టోర్నమెంట్ నిర్వహణకు సహకరించిన గ్రామ పెద్దలకు క్రీడాకారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యుత్ ఘాతంతో రైతు మృతి

**టీ మీడియా మార్చి 24, టేక్మాల్ ప్రతినిధి:**




వ్యవసాయ క్షేత్రంలో మోటార్ ఆన్ చేయబోయి విద్యుత్ షాక్‌కు గురై ఒక రైతు మృతి చెందిన విషాద ఘటన మెదక్ జిల్లా టెక్మల్ మండలంలోని షాబాద్ తండాలో చోటుచేసుకుంది. పోలీసులు మరియు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. షాబాద్ తండాకు చెందిన రామావత్ మోత్య (55) అనే రైతు మంగళవారం తన వ్యవసాయ పొలానికి వెళ్లారు. పంటకు నీరు పెట్టే క్రమంలో బోర్ బావి వద్ద ఉన్న స్టార్టర్‌ను ఆన్ చేస్తుండగా, ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే కుప్పకూలిపోయారు. పక్కనే ఉన్న రైతులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. టెక్మల్ ఎస్ఐ అరవింద్ కుమార్ తన సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. అనంతరం మృతదేహాన్ని పంచనామా నిమిత్తం మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ముత్య మరణంతో షాబాద్ తండాలో విషాద ఛాయలు అలముకున్నాయి. పొలాల వద్ద విద్యుత్ పరికరాలను తాకేటప్పుడు రైతులు అప్రమత్తంగా ఉండాలని, స్టార్టర్లకు సరైన ఎర్తింగ్ ఉండేలా చూసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

## భూమిని ఆక్రమించాలంటే కఠిన చర్యలు తప్పవు

- తాసిల్దార్ జీకే మోహన్

**టీ మీడియాఆత్మకూరు, మార్చి 24:ఆత్మకూరు**



పట్టణంలోని పరమేశ్వర స్వామి చెరువు దగ్గర, సర్వే నంబర్ 39లోని 0-12 గుంతల భూమిని కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు చదును చేసి ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్నట్టు తాసిల్దార్ జీకే మోహన్ తెలిపారు. తాసిల్దార్ గిర్దావర్ చంద్రశేఖర్‌తో కలిసి మోఖ్‌పై వెళ్లి పరిస్థితిని పరిశీలించారు. గతంలో ఇలాంటి స్థలంపై "ప్రభుత్వ భూమి" అని బోర్డు ఏర్పాటు చేయబడింది, కాని ఆ బోర్డు కొంతమంది తీసివేసినట్లుగా తాసిల్దార్ తెలిపారు. ప్రభుత్వ భూమి అని గుర్తించే విధంగా మళ్లీ బోర్డు ఏర్పాటు చేయబోతున్నామని తాసిల్దార్ పేర్కొన్నారు. తాసిల్దార్ జీకే మోహన్, ప్రభుత్వ భూమిని చదును చేసి ఆక్రమించడానికి ప్రయత్నించిన వారిపై కఠినమైన క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## వెంటనే నీళ్లు విడుదల చేయాలి

- ఎండిపోతున్న పంటలకు తక్షణ చర్య అవసరం

**టీ మీడియా మార్చి 24, చిన్నచింతకుంట:**
చిన్నచింతకుంట మండలం పరిద్‌పూర్ రిజర్వాయర్ నుండి వెంటనే నీళ్లు విడుదల చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఎండ ప్రభావంతో పంటలు మురిసే ప్రమాదంలో ఉన్నందున తక్షణ చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

**అధికారుల నిర్లక్ష్యం పై ఆవేదన**
రాజ్యాధికారులు మరియు ప్రజా ప్రతినిధుల అవగాహన లోపమే నీటి కరువు కారణమని రైతులు నిర్ధారించారు. 1500 ఎకరాలకు పైగా భూమి ఆయకట్టు కింద ఉన్నప్పటికీ, నీటిని త్వరగా విడుదల చేయడం జరుగడం లేదని వారు అభియోగిస్తున్నారు.



**ఎమ్మెల్యేకు వినతి పత్రం**
రైతులు ఎమ్మెల్యేకు వినతి పత్రం సమర్పించినప్పటికీ, అధికారులు నిర్లక్ష్యం చూపుతున్నారని నిరసించారు. నీటి తరలింపు కోసం అవకాశం ఉన్నప్పటికీ ఎందుకు చర్యలు తీసుకోలేదో అధికారుల సమాధానం కోరుతున్నారు.

**ఒండ్రుమట్టి తరలింపులో కుట్ర**
పరిద్‌పూర్ చెరువులో భారీ ఎత్తున ఒండ్రుమట్టి తరలింపుతో రైతులకు నష్టం జరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. తగిన మూల్యం చెల్లించాల్సిందేని రైతులు స్పష్టం చేశారు.

**ధర్నా హెచ్చరిక**
వెంటనే నీళ్లు విడుదల చేయకపోతే రైతులు ధర్నా చేపడతారని తెలిపారు. జూరాల ప్రాజెక్టులో నీరు పుష్కలంగా ఉన్నప్పటికీ రైతులపై వివక్ష ఎందుకు అని ప్రశ్నించారు. ప్రైవేట్ కంపెనీలకు ఇవ్వబడుతున్న నీటిలో రైతులకూ వాటా ఇవ్వాలని మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు.
కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మండల పార్టీ అధ్యక్షులు: కోట రాములు, గొప్యానాయక్ తాండా సర్పంచ్ రాములు నాయక్, సంతోష్ రెడ్డి, సీసీ కుంట, కౌకుంట్ల యూత్ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డిగ్రామ అధ్యక్షులు: వి. శ్రీనివాస్ గౌడ్, ఎస్ఎఫ్ఐ రాజు, గిరోమోని నర్సిములు, కెసిఆర్ నర్సింహాగ్రామ రైతులు: నడిపి మల్లప్ప, కుమ్మరి కృష్ణయ్య, మొండి బురణప్ప, రాసాలి పెద్ద బురణప్ప, కోట బురణప్ప, పూజారి బుచప్ప, పూజారి మల్లేష్, పూజారి బాలరాజ్, అంకిల్ల శివ, ప్యాట మల్లేష్, దండోలి నరేష్, బెన్నే నరేష్, కుమ్మరి నర్సింహా, ధన్వడా రాములు, కప్పాలి మల్లేష్, పూజరి చిన్న మల్లేష్, రాసాలి

## అబద్ధపు హామీలతో కాంగ్రెస్

- ప్రజల నమ్మకాన్ని మోసం ఆరోపణ

**టి మీడియా, మార్చ్ 24 , చిన్నచింతకుంట :**



వనపర్తి జిల్లా దేవరకద్ర నియోజకవర్గంలోని మదనాపురం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ నాయకుల, కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి కీలక ప్రసంగం చేశారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ, గడిచిన రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తి చేయకుండా ప్రజలను మోసం చేసినట్లు పేర్కొన్నారు. రైతులకు రుణమాఫీ, రైతుబంధు, బోనస్ వరి కొనుగోలు విషయంలో విఫలమైందని, ప్రత్యేకంగా ఆడపిల్లల కోసం ఇచ్చిన నెలకు 2,500 స్కూటీలు, బంగారం వంటి హామీలను కూడా ప్రభుత్వం అమలు చేయలేదని ఆయన విమర్శించారు. 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క హామీని నెరవేర్చలేక, ప్రజల నమ్మకాన్ని మోసివేసింది" అని అన్నారు. భవిష్యత్తులో ఖచ్చితంగా బీఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చే విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యకర్తలను ధైర్యంగా ఉండి, ప్రతి స్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలపై పోరాటం కొనసాగించాలని ప్రోత్సహించారు. మొన్న జరిగిన స్థానిక ఎన్నికల్లో సర్పంచులు, వార్డు మెంబర్లను సన్మానిస్తూ, కార్యకర్తల సంక్షేమం, పార్టీలో ఐక్యతను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో మదనాపురం మండలానికి చెందిన సీనియర్ బీఆర్ఎస్ నాయకులు, సర్పంచులు, ఉప సర్పంచులు, మాజీ సర్పంచులు, వార్డు మెంబర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యకర్తలందరికీ పిలుపు: రాబోయే ఏ ఎన్నికలోనైనా బీఆర్ఎస్ పార్టీకి తిరిగి అధికారంలోకి తీసుకురావడానికి ఒక్కసారిగా కష్టపడి, కలిసికట్టుగా పనిచేయాలని సభలో చెప్పారు.

## హైదరాబాద్‌లో బంకుల్లో పెట్రోల్ లేదని బోర్డులు

**-సరఫరా సక్రమంగా జరుగుతోందన్న పౌరసరఫరాలశాఖ**

**టీ మీడియా, మీడియా, మార్చి 24, హైదరాబాద్ బ్యూరో :** హైదరాబాద్? పరిధిలో పలు బంకుల్లో పెట్రోల్ లేదని బోర్డులు దర్శనమిస్తున్నాయి. రంగారెడ్డి జిల్లా అంబర్?పేటలోని పలు ప్రాంతాల్లో పెట్రోల్ బంకులు మూతపడ్డాయి. అంబర్?పేటలోని పలు పెట్రోల్ బంకుల్లో ఓన్లీ డిజైన్, పెట్రోల్ లేదని బోర్డు దర్శనమిచ్చాయి. గ్యాస్ ఫిల్లింగ్ సెంటర్ల దగ్గర ఆటో డ్రైవర్ల నిరీక్షణ చేశారు. గ్యాస్ ఫిల్లింగ్ సెంటర్ నిర్వహకులు గ్యాస్ ఎప్పుడు వస్తుందో తమకు తెలియదని, గ్యాస్ వచ్చినప్పుడు ఫిల్ చేస్తామని చెప్తున్నారు. ఇల్లు గడవడం లేదంటూ ఆటో డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**కిలో మీటర్ మేర ఆటోల లైన్ :** పాతబస్తీలో అనేక పెట్రోల్ పంపులు, గ్యాస్ పంపులు మూసివేయబడ్డాయి. పెట్రోల్, గ్యాస్ పంపులపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. గ్యాస్ కోసం 8 గంటలుగా ఆటో డ్రైవర్లు ఎదురుచూస్తున్నారు. హైదరాబాద్ పాతబస్తీ బహదూర్?పురా, మీర్ అలం, హస్సన్ నగర్, చంపాపేట్, సంతోష్ నగర్ ప్రాంతాల్లోని పలు పెట్రోల్ బంకులు బంద్ అయ్యాయి. పెట్రోల్ లేదు అనే బోర్డులు దర్శనమిస్తున్నాయి. పెట్రోల్ దొరకదన్న పుకార్లతో పాతబస్తీలో చాలాచోట్ల క్యాన్లలో తీసుకెళ్లడం కనిపించింది. గ్యాస్ ఫిల్లింగ్ సెంటర్ల దగ్గర కిలో మీటర్ మేర ఆటోల లైన్ ఉంది. ఈ ఘటనలపై తెలంగాణ ప్రభుత్వ పౌరసరఫరాల శాఖ స్పందించింది. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడా పెట్రోల్, డీజిల్ లేదా వంట గ్యాస్ - ఎల్?పీజీ కొరత ఏ మాత్రం లేదని పౌర సరఫరాల శాఖ స్పష్టం చేస్తోంది. అన్ని ఆయిల్ రిఫైనరీల నుంచి స్థానిక డిపోల వరకు ఇంధన సరఫరా యంత్రాంగం పూర్తిగా, సక్రమంగా పని చేస్తోంది. అన్ని జిల్లాల్లోని ప్రజల రోజువారీ అవసరాలను తీర్చడానికి సరిపడా ఇంధన నిల్వలు అందుబాటులో ఉన్నాయి. కొన్ని పెట్రోల్ బంకుల్లో పొడవైన క్యూలు, తాత్కాలికంగా "నో స్టాక్" బోర్డులు కనిపించడానికి ప్రధాన కారణం తప్పుడు వదంతుల వల్ల ప్రజలు భయపడి అకస్మాత్తుగా ఇంధనం కొనుగోలు చేయడానికి ఎగబడటమేనని పౌరసరఫరాల శాఖ స్పష్టం చేసింది.

### డీలర్లకు చిన్నపాటి తాత్కాలిక సమస్యలు

డిపోల్లో తగినంత ఇంధనం ఉన్నప్పటికీ, ప్రజలు అనవసరంగా తమ వాహనాల ట్యాంకులు పూర్తిగా నింపుకోవడానికి పరుగులు తీయడం వల్లే ఈ కృత్రిమ కొరత ఏర్పడుతోందని ప్రభుత్వ పౌర సరఫరాల శాఖ ప్రస్తావించింది. అంతే కాకుండా, ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు (ఓఎంసీలు) ముందస్తు చెల్లింపు విధానాల్లో మాత్రమే చేసిన కొన్ని మార్పుల వల్ల స్థానిక డీలర్లకు చిన్నపాటి తాత్కాలిక సమస్యలు ఎదురయ్యాయి. ఇది కేవలం అంతర్గత పరిపాలన పరమైన విషయం మాత్రమే తప్ప సరఫరాలో ఏం లోపం కాదని పేర్కొంది. ఈ మేరకు పౌరసరఫరాల శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది.

**అక్రమాలపై ఫిర్యాదు చేయాలి**

ఈ పరిస్థితి చక్కదిద్ది అందరికీ సమానంగా ఇంధనం అందేలా చూడటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, పెట్రోలియం సంస్థలు, పోలీసు శాఖతో కలిసి పెట్రోల్ బంకులను నిరంతరం పర్యవేక్షిస్తోంది. ఇంధనం అక్రమంగా నిల్వ చేసినా, బ్లాక్ మార్కెట్ చేసినా లేదా గృహ అవసరాలకు వాడే గ్యాస్ సిలిండర్లు వాణిజ్య - కమర్షియల్ అవసరాలకు అక్రమంగా మళ్లించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ప్రజలందరూ ప్రశాంతంగా ఉండాలని, భయాందోళనలతో అనవసరంగా ఇంధనం కొనుగోలు చేయవద్దని ప్రభుత్వం కోరుతోంది.

## పురుషులకూ ఫ్రీ బస్సు ప్రయాణం

- రేషన్ కార్డుదారులకు రిఫ్రిజిరేటర్లు
- అన్నాడీఎంకే సంచలన హామీలు



**టీ మీడియా, మీడియా, మార్చి 24, చెన్నై:** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల వేళ విపక్ష అన్నాడీఎంకే పార్టీ సంచలన హామీలను ప్రకటించింది. తాము ఎన్నికల్లో గెలిస్తే, రైస్ రేషన్ కార్డు ఉన్న వాళ్లందరికీ ఉచితంగా రిఫ్రిజిరేటర్లను పంపిణీ చేస్తామని వెల్లడించింది. మహిళలలాగే పురుషుల కోసం ఉచిత బస్సు ప్రయాణ స్కీంను అమల్లోకి తెస్తామని తెలిపింది. మంగళవారం చెన్నైలోని అన్నాడీఎంకే ప్రధాన కార్యాలయంలో ఎన్నికల మేనిఫెస్టోను పార్టీ ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి కే పళనిస్వామి విడుదల చేశారు. రైస్ కేటగిరీ రేషన్ కార్డులు ఉన్నవాళ్లకు ప్రతినెలా ఉచితంగా 1 కేజీ పప్పు, 1 లీటర్ వంటనూనెను కూడా అదనంగా ఇస్తామని ఆయన హామీ ఇచ్చారు.

### గృహిణుల పనిభారాన్ని తగ్గించేందుకే ఫ్రీగా ఫ్రిజ్‌లు

గృహిణుల ఇంటి పనిభారాన్ని తగ్గించే ఉద్దేశంతోనే ఉచితంగా రిఫ్రిజిరేటర్లను పంపిణీ చేయాలని నిర్ణయించామని అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి కే పళనిస్వామి తెలిపారు. అర్హులైన కుటుంబాలకు ఏటా 3 ఉచిత ఎల్‌పీజీ సిలిండర్లు, జల్లికట్టు క్రీడను ఆడే క్రమంలో ఎవరైనా చనిపోతే బాధిత కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా అనే హామీలను తాము గతంలోనే ప్రకటించామని ఆయన గుర్తుచేశారు. మహిళలకు ప్రతినెలా రూ.2వేల ఆర్థికసాయం, రాష్ట్రంలోని 5 లక్షల మంది వర్కింగ్ ఉమెన్స్‌కు రూ.25వేల రాయితీతో అమ్మ టూవీలర్లు, విద్యార్థినులు బ్యాంకుల నుంచి తీసుకున్న విద్యా రుణాల మాఫీ, వృద్ధులు, దివ్యాంగులు, వితంతువుల నెలవారీ పెన్షన్లు రూ.2వేలకు పెంపు, గ్రామీణ ఉపాధి పథకం పనిదినాలు 150 రోజులకు పెంపు, పన్నుభారం, ధరల మంటను తట్టుకునేందుకు ప్రతీ కుటుంబానికి రూ.10వేల వన్ టైం గ్రాంట్‌ను అందిస్తామనే హామీలను ఇంతకుముందే ప్రకటించామని కే పళనిస్వామి తెలిపారు. అమరులైన, దివ్యాంగులైన సైనికుల కుటుంబీకులను కారుణ్య నియామకాల్లో అవకాశాన్ని కల్పిస్తామన్నారు. కాగా, అన్నా డీఎంకే మేనిఫెస్టోలో దాదాపు 297 హామీలు ఉన్నాయి.

### కమీషన్, కలెక్షన్, కరప్షన్ నినాదాలతో డీఎంకే పాలన

"కమీషన్, కలెక్షన్, కరప్షన్ అనే నినాదాలతో డీఎంకే ప్రభుత్వం రాష్ట్రాన్ని పాలిస్తోంది. దోపిడీ చేస్తోంది. గత ఐదేళ్ల డీఎంకే నిరంకుశ పాలనలో తమిళనాడు ప్రజలు తీవ్రంగా ఇబ్బందిపడ్డారు. కీలుబొమ్మ లాంటి అసమర్థ ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ వల్ల రాష్ట్రం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంది. అమలు చేయడం సాధ్యం కాని హామీలను ఇచ్చి గత ఎన్నికల్లో డీఎంకే గెలిచింది. వాళ్లు ప్రజలను మోసగించి అధికారంలోకి వచ్చారు. డీఎంకే హయాంలో రాష్ట్రంలోని అన్ని శాఖలు, విభాగాల్లో అవినీతి, లంచగొండితనం బలంగా పాతుకుపోయాయి. దీంతో ప్రజలు తీవ్ర నిరాశకు, ఆవేదనకు గురయ్యారు. పాలనా వైఫల్యం వల్ల శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయి. హత్యలు, దొంగతనాలు, మహిళలపై లైంగిక వేధింపులు, డ్రగ్స్ సప్లై పెరిగిపోయాయి. దీంతో తమిళనాడు తీవ్రంగా దెబ్బతింది. డీఎంకే పాలనలో విద్యుత్ ఛార్జీలు, ఆస్తి పన్ను, తాగునీటి పన్ను, మురుగు నిర్వహణ పన్ను, ప్రొఫెషనల్ ట్యాక్స్, చెత్త ట్యాక్స్ వంటివన్నీ పెరిగాయి. నిత్యావసరాలు, నిర్మాణ రంగ మెటీరియల్స్ ధరలు పెరిగాయి" అని ఇంగ్లిష్, తమిళ భాషల్లో విడుదల చేసిన అన్నాడీఎంకే ఎన్నికల మేనిఫెస్టోలో ప్రస్తావించారు.

### జయలలిత హయాంలోనూ జనాకర్షక హామీలు

అన్నా డీఎంకే దిగ్గజ నాయకురాలు, దివంగత సీఎం జయలలిత కూడా గతంలో ఇదే విధమైన జనాకర్షక హామీలతో జనం మనసులను గెల్చుకున్నారు. 2011 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఉచిత ఫ్యాన్లు, ఉచిత మిక్సీలు, ఉచిత గ్రైండర్లు వంటి హామీలను అన్నా డీఎంకే ఎన్నికల మేనిఫెస్టోలో జయలలిత చేర్చారు. ఆ ఎన్నికల్లో అధికారంలోకి రాగానే, 2011 సెప్టెంబరు 15న మాజీ సీఎం సీఎన్ అన్నాదురై జయంతి రోజున ఫ్యాన్లు, మిక్సీలు, గ్రైండర్ల పంపిణీ ప్రక్రియను ఆమె ప్రారంభించారు.

### కలర్ టీవీలు ఇచ్చిన కరుణానిధి

అంతకుముందు 2006లో నాటి డీఎంకే అధ్యక్షుడు ఎం కరుణానిధి ఒక సంచలన హామీ ఇచ్చారు. పేదలు అందరికీ ఉచితంగా కలర్ టీవీలను పంపిణీ చేస్తానని ఆయన ప్రకటించారు. ఎన్నికల్లో గెలిచాక, అన్నాదురై జయంతి రోజున కలర్ టీవీల ఉచిత పంపిణీ ప్రక్రియను ప్రారంభించారు.